క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

చింతపల్లి: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికారులు ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ శనివారం హైదరాబాద్- నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తాలు, తేమ పేరుతో ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. ధాన్యాన్ని గత వారం రోజుల నుంచి ఎండకు ఆరపోస్తున్నా తేమ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. ధాన్యం కొనుగోలును తాలు పేరుతో 2 నుంచి 5 కిలోల వరకు కోత విధిస్తున్నారని పేర్కొన్నారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ విశాలాక్షి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



వడ్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్

డిండి: అకాల వర్షానికి తడిసిన వరిధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం డిండి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని తవక్లాపూర్, రహమంతాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చే రైతులకు సరిపడా టార్పాలిన్లతోపాటు, మౌలిక వసతులు కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట సీఈఓలు బాల్‌రెడ్డి, అంతిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

హాలియా: అనుముల మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని తహసీల్దార్ మంగ నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం అనుముల మండలంలోని రామడుగు, చింతగూడెం, ఇబ్రహీంపేట, అనుముల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ల తీరును పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యానికి కాంటా వేసి ట్యాగ్ చేసిన వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కళావతి, రైతులు తదితరులు ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సైదులు గౌడ్

పెద్దవూర: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సురిగ సైదులు గౌడ్ అన్నారు. శనివారం పెద్దవూర మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు.

కోలాటం సభ్యులకు బిందెల పంపిణీ



బిందెలు పంపిణీ చేస్తున్న బాలకృష్ణ

త్రిపురారం: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ యువజన నాయకుడు సలికంటి బాలకృష్ణ అన్నారు. త్రిపురారం మండలంలోని కంపాలపల్లి గ్రామంలో కోలాటం నేర్చుకున్న 30 మంది మహిళలకు బిందెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పనస మంజుల, కనకమ్మ, మంగమ్మ, పార్వతమ్మ, సునిత, కోటమ్మ, నాగలక్ష్మి, యమున, మరియమ్మ, మహేశ్వరి, స్వప్న పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్

దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో శనివారం రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కొండమల్లేపల్లి: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మిర్యాలగూడ టౌన్: బంగారుగడ్డలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



అడవిదేవులపల్లిలోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



త్రిపురారం: రంజాన్ వేడుకలో ముస్లింలు



మిర్యాలగూడ టౌన్: ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



హాలియా: ఇబ్రహీంపేటలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



హాలియాలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే నోముల భగత్



దేవరకొండ: ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు



దేవరకొండ: రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యే బాలునాయక్



తిరుమలగిరిలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి తదితరులు



మిర్యాలగూడ టౌన్ బంగారుగడ్డ ఈద్గా వద్ద రంజాన్ వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ లక్ష్మారెడ్డి



మాడుగులపల్లి: తోపుచర్లలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న స్థానిక నాయకులు, గ్రామస్తులు



నాగార్జునసాగర్: పైలాన్‌కాలనీలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

సీపీఎంలో చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ: దామరచర్ల మండల కేంద్రంలోని 30 కుటుంబాల వారు శనివారం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సీపీఎంలో చేరారు. ఈసందర్భంగా వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ అట్టడుగు, అణగారినవర్గాల సంక్షేమమే సీపీఎం ధ్యేయమన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వినోద్‌నాయక్, పాపానాయక్, దయానంద్, బాల సైదులు, లక్ష్మయ్య, సోమయ్య, నర్సయ్య, శశిరెడ్డి, రాంరెడ్డి తదితరులున్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

హాలియా: కుల వ్యవస్థకు మూలకారణమైన మనువాదాన్ని వ్యతిరేకించి, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, బీసీ సంఘం జిల్లా నాయకుడు కాకునూరి నారాయణగౌడ్ అన్నారు. నల్లగొండలో ఈనెల 28న నిర్వహించనున్న పూలే, అంబేడ్కర్ జాతరకు సంబంధించిన కరపత్రాలను ప్రజా, కుల సంఘాల నాయకులతో కలిసి శనివారం వారు హాలియాలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండల్, బీసీ సంఘం జిల్లా నాయకుడు గౌని రాజారమేష్ యాదవ్, మాలమహానాడు జిల్లా నాయకుడు నామా లింగయ్య, దళిత నాయకులు బూడిద విజయ్, బొజ్జ చిన్నా, దొంతాల నాగార్జున, లింగాల ప్రభాకర్, జటావత్ రవినాయక్, ఎస్ఎఫ్ఐ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కేతేపల్లి మురళి, కొండేటి నీలయ్య, యడవెల్లి సంత్, పాదిల వెంకన్న, నాగరాజు తదితరులున్నారు.

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



కొండభీమనపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. శనివారం దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని ఇందుకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని, రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌గౌడ్, సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి, రవీందర్‌రెడ్డి, కడారి తిరుపతయ్య, కళ్యాణ్, దస్రు, చంద్రయ్య, విజయ్ తదితరులున్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. శనివారం కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల నుంచి చివరి ధాన్యం గింజ వరకూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, పస్నూరి యుగేందర్‌రెడ్డి, రమావత్ దస్రూనాయక్, రమావత్ శ్రీను, రమావత్ తులసీరాం, అబ్బనబోయిన శ్రీను, రమావత్ బీమ్‌సింగ్, నేనావత్ శంకర్‌నాయక్, రమావత్ లాలునాయక్, వెంకటేశ్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలకు స్థలాల్లేవు

- తిరుమలగిరి మండలంలో 13 గ్రామాల్లో కొరత
- ముందుకు రాని స్థల దాతలు
- ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న అధికారులు



తిరుమలగిరి : క్రీడా ప్రాంగణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ప్రతి క్రీడా ప్రాంగణానికి ఎకరం స్థలంలో ఈ ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే జూన్ 2, 2022న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి మండలంలో రెండు క్రీడా ప్రాంగణాలను ఎంపిక చేసి పనులు పూర్తి చేసి ప్రారంభించారు. ఈ పనులను ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టాలని ప్రభుత్వం సూచించింది. తిరుమలగిరి మండలంలో అల్వాల, కొంపల్లి గ్రామాలను ఎంపిక చేయగా ఒక్క అల్వాల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని మాత్రమే ప్రారంభించారు. కొంపల్లిలో క్రీడా ప్రాంగణ పనులు పూర్తయినా ప్రారంభించలేదు. దీంతో గడ్డి, పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి.

సగమే పూర్తి..

తిరుమలగిరి మండలంలోని 34 గ్రామపంచాయతీలకు 34 క్రీడా ప్రాంగణాలు, హ్యాబిటేషన్ గ్రామాలతో కలుపుకొని 49 క్రీడా ప్రాంగణాలను చేపట్టాలని ప్రభుత్వం సూచించింది. స్థలాల కొరత ఏర్పడటంతో మొదటగా గ్రామపంచాయతీల్లో నైనా చేపట్టాలని ఉన్నతాధికారులు అధికారులను ఆదేశించారు. క్రీడా ప్రాంగణాలను ప్రారంభించించి పది నెలలు అవుతున్నా 34క్రీడా ప్రాంగణాలకు గాను 21 గ్రామాల్లోనే క్రీడా ప్రాంగణాలకు స్థలాలను ఎంపిక చేశారు. ఇంకా 13 గ్రామాల్లో స్థలాలను గుర్తించలేదు. ప్రతి గ్రామపంచాయతీ, గ్రామాల్లోని ప్రభుత్వ భూములను ఆక్రమణకు గురి కావడంతోనే క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు స్థలాల కొరత ఏర్పడుతుందని పలువురు పేర్కొంటున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే..

గ్రామాల్లో ఎక్కడా ప్రభుత్వ స్థలాలు లేకపోవడం, ఆయా గ్రామాల్లో ఉన్నా అవి ఊరికి దూరంగా అటవీ భూములు, రాళ్లు, చెరువులు, గుట్టలు ఉండటం, అనువుగా లేకపోవడంతో రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. దీంతో జిల్లా ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఒత్తిడిని తట్టుకోలేక ప్రభుత్వ పాఠశాలల్లోనైనా ఈ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. దీంతో ఎంపిక చేసిన 21క్రీడా ప్రాంగణాల్లో మూడు, నాలుగు క్రీడా ప్రాంగణాలు మినహా మిగతా అన్ని గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి ఒక బోర్డును ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

స్థలాల కొరతే పెద్ద సమస్య



గ్రామాల్లో అనువైన ప్రభుత్వ భూములు లేకపోవడంతోనే క్రీడా ప్రాంగణాల స్థలాల ఎంపిక ఆలస్యం అవుతోంది. ఇప్పటి వరకు 21 గ్రామపంచాయతీల్లో స్థలాలను ఎంపిక చేశాం. ఇంకా 13 గ్రామాల్లో ఎంపిక చేయాల్సి ఉంది. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి చూపించినట్లయితే ఆ గ్రామపంచాయతీల్లో కూడా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తాం.

– పద్మ, ఎంపీఓ, తిరుమలగిరి

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న పల్లా నర్సింహారెడ్డి

దేవరకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారయాత్ర శనివారం దేవరకొండ మండల పరిధిలోని జర్పుల తండా, కమలాపూర్, ముదిగొండ, కొర్రదేవ్లతండా, చీమలకుంటతండా, వడ్త్యతండా, జటావత్‌తండా, ఎర్రభాగ్యతండా, అచ్చమ్మకుంటతండా, గన్యానాయక్‌తండా, రోళ్లబండతండా మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు అవసరమైన నిధులను కేటాయించి, వెంటనే పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకుడు రమావత్ అంజయ్యనాయక్, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, వెంకటరమణ, ఎండీ మైనొద్దీన్, కనకాచారి, వెంకటయ్య, నూనె రామస్వామి, నాయకులు, శైలేష్, కిన్నెర యాదయ్య తదితరులున్నారు.

కార్పొరేట్ చేతిలో కీలుబొమ్మగా మారిన ప్రభుత్వాలు



ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్: ప్రజల కోసం పని చేయాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తుల చేతిలో కీలు బొమ్మలుగా మారాయని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, జ్వాల వెంకటేశ్వర్లు ఆరోపించారు. శనివారం మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద లెనిన్ జయంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవమే లక్ష్యంగా 1969 నుంచి నేటి వరకు అనేక విప్లవ ఉద్యమాలను చేసిన ఘనత న్యూడెమోక్రసీకి ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు బొమ్మిడి నగేష్, బొంగరాల నర్సింహ, పోలే పవన్, నాయుడు, నర్సయ్య తదితరులున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వేములపల్లి: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీను శనివారం తెలిపారు. మాడ్గులపల్లి మండలం బొమ్మకల్ పాలేరు వాగు నుంచి అదే గ్రామానికి చెందిన బొమ్మకంటి వెంకన్న తన ట్రాక్టర్ ద్వారా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నామని పేర్కొన్నారు. ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి వెంకన్నపై కేసు నమోదు చేశామని తెలిపారు.

లయన్స్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడిగా మోహన్‌రావు



నల్లగొండ టౌన్ : తెలంగాణ రాష్ట్ర లయన్స్ క్లబ్ మల్టిపుల్ కౌన్సిల్ అధ్యక్షుడిగా నల్లగొండకు చెందిన లయన్స్ జిల్లా 320 ఈ గవర్నర్ తీగల మోహన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన 7వ లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు.

బీఆర్ఎస్ 17వ వార్డు అధ్యక్షుడిగా ప్రదీప్

దేవరకొండ: మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా చిత్రం ప్రదీప్ నియామకమైనట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.

ఫార్మాకు వ్యతిరేకంగా కొనసాగుతున్న దీక్షలు

మునుగోడు : ఫార్మా కంపెనీ నిర్మాణ విషయంలో ప్రజల అభిప్రాయాలు తీసుకున్న తరువాతే పనులు కొనసాగించాలని, అప్పటి వరకు పనులు నిలిపివేయాలని ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు డిమాండ్ చేశారు. మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలో చేపడుతున్న రిలే దీక్షలు శనివారం కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కంపెనీ అనుమతులు రద్దు చేసేవరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు.

బీఆర్ఎస్ ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలి

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 25న హాలియాలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కోరారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హాలియా పట్టణంలోని లక్ష్మీనరసింహ గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు, కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున సభా స్థలానికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజేందర్‌రెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జటావత్ రవినాయక్, సొసైటీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు దూళిపాల రామచంద్రయ్య, పాదిల శ్రీనివాస్, సురభి రాంబాబు, దోరెపల్లి వెంకటేశ్వర్లు, బందిలి పెద్ద సైదులు, పంగా లక్ష్మణ్, సైదాచారి, రావులపాటి యల్లయ్య తదితరులు ఉన్నారు.

ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ అర్బన్: ఐకేపీ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి తండాలో ఐకేపీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అలెగ్జాండర్, కాల్వపల్లి సర్పంచ్ దొండ రామరాజు, ఎంపీటీసీ తలకొప్పుల సైదులు, నాయకులు లింగయ్యయాదవ్, భిక్షానాయక్, వీరయ్య, ప్రేమ్‌కుమార్, శేషయ్య పాల్గొన్నారు.